# చెట్ల నరికివేతే ప్రమాదాలకు కారణమా?

దానంపల్లి సమీపంలో నేలకొరిగిన భారీ వృక్షం..గంటలపాటు నిలిచిన ట్రాఫిక్

చెట్టు మొదళ్లను కాల్చివేస్తున్నారంటూ స్థానికుల ఆరోపణలు..విచారణకు డిమాండ్

అందోలు, (ప్రజాజ్యోతి):



జాతీయ రహదారి-161పై దానంపల్లి గ్రామ సమీపంలో బుధవారం ఉదయం భారీ వృక్షం ఒక్కసారిగా నేలకొరగడంతో రెండు నుంచి మూడు గంటలపాటు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టు కారణంగా ఇరువైపులా వాహనాలు నిలిచిపోగా, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానికుల కథనం ప్రకారం, ఇటీవల గాలిదుమారాలు సంభవించిన ప్రతిసారి ఈ ప్రాంతంలో భారీ వృక్షాలు నేలకొరుగుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. అయితే ఇది సహజంగా జరుగడం కాదని, కొందరు ఉద్దేశపూర్వకంగా చెట్ల మొదళ్లను కాల్చివేయడం వల్లే వేర్లు బలహీనపడి చిన్నపాటి గాలులకే చెట్లు కూలిపోతున్నాయని ఆరోపిస్తున్నారు. దానంపల్లి పరిసర ప్రాంతాల్లో పాత వృక్షాలను తొలగించే ప్రయత్నాలు తరచూ జరుగుతున్నాయని, దీనిపై అటవీ శాఖ, జాతీయ రహదారి అధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించిన అనంతరం వాహనాల రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రహదారి వెంట ఉన్న భారీ వృక్షాల పరిస్థితిని పరిశీలించి, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కాగా భారీ వృక్షం నేలకొరిగిన సమయంలో సమీపంలో ఎవరూ లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది.




గురువారం 9 జూలై 2026 పేజీలు : 8

## ప్రజా సమస్యలపై పోరాటమే బీఆర్ఎస్ అజెండా

అందోలు సభలో ప్రభుత్వంపై హరీష్‌రావు విమర్శలు..

రైతు, విద్యార్థి, సంక్షేమ అంశాలపైనే ప్రధాన చర్చ



## కృష్ణాపూర్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

సబ్ కలెక్టర్ ఉమాహారతి.

కల్హేర్. 8.జూలై. ప్రజా జ్యోతి



సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామంలో జరుగుతున్న ఎస్ఐఆర్ (సర్ ) ప్రక్రియను నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి లక్ష్యాలను సకాలంలో సాధించాలని బీఎల్ఓలకు సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శివ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడికి రూ.1.20 కోట్ల చేయూత

-గుమ్మడిదల జెడ్పీ పాఠశాలకు అదనపు తరగతి గదులు.

మిత్రుడి సీఎస్ఆర్ నిధులతో నిర్మాణం..

పనులను పరిశీలించిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

గుమ్మడిదల, (ప్రజాజ్యోతి):

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యా ను అందించాలనే లక్ష్యంతో గుమ్మడిదల జెడ్పీ ఉన్నత పాఠశాలకు రూ.1.20 కోట్ల సీఎస్ఆర్ నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టినట్లు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యతలో రాజీ లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మిత్రుడి ఎన్‌సీసీ సంస్థ సహకారంతో సమీకరించిన సీఎస్ఆర్ నిధుల్లో తొలి విడతగా రూ.80 లక్షలు, రెండో విడతగా రూ.40 లక్షలతో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ తరగతి గదులు అందుబాటులోకి వస్తే విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు లభిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయి మౌలిక వసతులతో తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా నాణ్యమైన విద్యను అభ్యసించేలా అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, సామాజిక సంక్షేమ రంగాల్లో ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులోనూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సామాజిక బాధ్యతతో సంస్థలు, దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.





# బూత్ నుంచి అసెంబ్లీ వరకు కమలం వికసించాలి





**తెలంగాణలో కమలం జెండా ఎగరడం ఖాయం**

**కార్యకర్తలే విజయానికి బలమైన ఆయుధం**

**కార్యకర్తలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరగంటి రామ్మోహన్ గౌడ్ పిలుపు...**

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూలై 08:** తెలంగాణలో రాబోయే రాజకీయ మార్పుకు బీజేపీనే కేంద్రబిందువవుతుందని, రాష్ట్ర ప్రజల ఆశలు కమలం వైపే ఉన్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరగంటి రామ్మోహన్ గౌడ్ పేర్కొన్నారు.బుధవారం నర్సాపూర్‌లో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అధ్యక్షతన ఉత్సాహంగా జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వరగంటి రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మార్పు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, ముఖ్యంగా యువత బీజేపీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల పట్ల విశేష ఆసక్తి చూపుతోందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి, ప్రతి గ్రామానికి చేర్చే బాధ్యత కార్యకర్తలదేనని అన్నారు. పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి నుంచే కార్యాచరణను మరింత వేగవంతం చేయాలని, ప్రజలతో నిరంతరం మమేకమై వారి విశ్వాసాన్ని గెలుచుకోవాలని సూచించారు. సమిష్టి కృషితో మెదక్ జిల్లాలో బీజేపీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, జిల్లా ఇన్‌చార్జ్ బొక్క నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

## బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్





**అమీన్ పూర్(ప్రజాజ్యోతి)**

భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రజలందరూ చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని అమీన్ పూర్ బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని పటేల్‌గూడా సీఎంసీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఎస్ఐఆర్ ఫారాల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పటేల్‌గూడా గ్రామ పరిధిలోని ఎనిమిది పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), బీజేపీ బీఎల్ఏ-2 ప్రతినిధులతో కలిసి ఓటర్ల నుంచి ఎస్ఐఆర్ దరఖాస్తులను స్వీకరించారు. ఫారాలను సక్రమంగా నింపించడంతో పాటు అవసరమైన వివరాలను పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ నిర్వహించేలా సూచనలు చేశారు. ఓటర్లకు ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన విలువైన హక్కు అని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితా మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు ఫారాన్ని సకాలంలో సమర్పించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని కోరారు.

## ట్రాక్టర్ బ్యాటరీ చోరీ...

**- నెల క్రితం గ్రామపంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీ**

**- గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**



**మనోహరాబాద్, జూలై 08 ( ప్రజా జ్యోతి )** మండలంలోని కొండాపూర్ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి ఓ రైతు ట్రాక్టర్ బ్యాటరీ చివరికి గురైంది. గత మూడు నెలల క్రితం గ్రామపంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీ చోరీ కాగా మరొక్కసారి నెల క్రితం గ్రామపంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీ చోరైన విషయం అందరికీ తెలిసిందే. ట్రాక్టర్ తో జీవనోపాధిక ఆధారపడి బ్రతుకుతున్న రైతు నత్తి శ్రీనివాస్ ట్రాక్టర్ బ్యాటరీ మంగళవారం అర్ధరాత్రి చోరీకి గురైనట్లు శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలోని పోచమ్మ ఆలయం వద్ద ట్రాక్టర్లు కార్లు పార్కింగ్ చేసి పెడుతుంటే గుర్తు తెలియని దుండగులు అంత కొత్తకాలంగా బ్యాటరీల చోరీల పాల్పడుతున్నారని ఆయన అన్నారు. గ్రామంలో సిసి కెమెరాలు అనగా లేకపోవడమే ఈ చోరీలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జోరుకి పాల్పడే వారిని గుర్తించాలని రైతు నత్తి శ్రీనివాస్ కోరారు.

## తృటిలో తప్పిన విషాదం... క్షేమంగా బయటపడిన ముగ్గురు వ్యక్తులు



**వెల్దుర్తి-మాసాయిపేట (ప్రజాజ్యోతి) జూలై 08 :** మాసాయిపేట జాతీయ రహదారి--44పై మాసాయిపేట మండలం పంజాబ్ ధాబా సమీపంలో బుధవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం తీవ్ర కలకలం రేపింది. నిర్మల్ నుంచి హైదరాబాద్ వైపు ప్రయాణిస్తున్న ఓ కారు వేగంగా వెళ్తూ ముందున్న టిప్పర్‌ను దాటే ప్రయత్నంలో అదుపు తప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ఉన్న డ్రైవర్ రాజుతో పాటు ధామోదర్, ప్రేమలత ప్రాణాపాయం నుంచి తృటిలో బయటపడ్డారు. ప్రమాదం ఎంత తీవ్రంగా కనిపించినా వారికి ఎలాంటి గాయాలు కాకపోవడం అందరినీ ఊరటకు గురి చేసింది. వీరు ఫిషరీస్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులుగా సమాచారం. సమాచారం అందుకున్న జీఎంఆర్ హైవే పెట్రోలింగ్ బృందం, పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం ముగ్గురినీ మరో వాహనంలో చేగుంట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# నేడే సంగారెడ్డిలో టీయూడబ్ల్యూజే (ఐజేయు)జర్నలిస్టుల మహాసభ!

## ముఖ్య అతిథిగా హాజరవుతున్న మంత్రి రాజనర్సింహ పాల్గొంటున్న పలువురు ప్రముఖులు

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**
జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా మహాసభను గురువారం భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కే ఫైసల్, జిల్లా అధ్యక్షుడు బందారు యాదగిరి , జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ తెలిపారు. ఈ మహాసభకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో పాటు ఎంపీలు రఘునందన్ రావు సురేష్ షెట్కార్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ టి జి ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో పాటు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఈ సమావేశానికి హాజరవుతున్నట్లు వివరించారు.రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ కూడా పాల్గొంటున్నారని చెప్పారు.ప్రతి జర్నలిస్టు సంక్షేమమే లక్ష్యంగా ఈ మహాసభను జరుపుతున్నట్లు వారు తెలిపారు. సంగారెడ్డి జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని, సంగారెడ్డి జర్నలిస్టులు పోరాట యోధులని అన్నారు. గతంలో జర్నలిస్టులను ఇబ్బంది పెట్టిన వారిపై నిరంతరం పోరాటం చేశామని చెప్పారు.అదే సమయంలో ప్రతి జర్నలిస్టు సంక్షేమానికి తమ సంఘం పాటుపడిందని వెల్లడించారు.



జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. చాలామంది అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇంకా రాలేదని, హెల్త్ కార్డు సమస్య ఇంకా పెండింగ్ లోనే ఉందని చెప్పారు. ఉద్యోగ భద్రత కూడా లేకుండా పోయిందని అన్నారు. వీటన్నిటిపై తమ సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల పక్షాన అలుపెరుగకుండా పోరాడుతున్నామని వివరించారు. గతంలో తమ యూనియన్ పోరాట ఫలితంగానే గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు వచ్చాయని, బస్సు పాసులు అందాయని, ఇంటి స్థలాలు కూడా చాలామందికి ఇప్పటికే వచ్చాయని పేర్కొన్నారు.మిగిలిన వాళ్లకు కూడా సంక్షేమ ఫలాలు అందాలంటే యూనియన్ ను మరింత బలోపేతం చేయాల్సి ఉన్నదని చెప్పారు. ఐక్య పోరాటాలు మాత్రమే శరణ్యం అని అన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు పాత్రికేయులకు పదివేల చొప్పున ఆర్థిక సాయం అందజేశామని ప్రకటించారు. జిల్లాలోని పాత్రికేయుల సమస్యల పరిష్కారమే తమ యూనియన్ లక్ష్యం అని వెల్లడించారు. అంతేకాకుండా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న మధ్య తరహా పత్రికలు, ఉర్దూ పత్రికలు,కేబుల్ టీవీ, ఫోటోగ్రాఫర్లు ,వీడియో గ్రాఫర్లు దశాబ్దాలుగా ఈ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్నారని అన్నారు. వారందరికీ ఈ మహాసభ ద్వారా భరోసా కల్పించనున్నట్లు చెప్పారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలం, హెల్త్ కార్డు, అక్రిడేషన్ కార్డులను సాధించడం జరుగుతుందన్నారు. మహాసభ నిర్వహణకు ఆహ్వాన కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీ, ఫుడ్ కమిటీ, వేదిక అలంకరణ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. గురువారం ఉదయం 11 గంటలకు ఖచ్చితంగా సమావేశం ప్రారంభం అవుతుందని అన్నారు.అన్ని మండలాల నుంచి నియోజకవర్గ కేంద్రాల నుంచి పెద్ద ఎత్తున పాత్రికేయులు తరలి కావాలని కోరారు. ఈ మేరకు ఆయా ప్రాంతాలలో సమన్వయం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అన్ని విభాగాల జర్నలిస్టుల ఐక్యతకు పాటుపడుతూ, వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని వివరించారు.

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్

**జోగిపేటలో ఘనంగా 77వ జయంతి వేడుకలు..**

**వైఎస్ సంక్షేమ పాలనను స్మరించుకున్న కాంగ్రెస్ నాయకులు**

**అందోలు, (ప్రజాజ్యోతి):** ప్రజా సంక్షేమానికి ప్రతీకగా, రైతు-- పేదల ఆత్మీయ నాయకుడిగా కోట్లాది మంది అభిమానాన్ని చూరగొన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతిని జోగిపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్వర్గీయ సిలారపు రాజనరసింహ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ ప్రజా సంక్షేమ పాలన, అభివృద్ధి దార్శనికతను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆందోల్--జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ ప్రజల మనిషిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి రోజే రైతులకు రుణమాఫీ ప్రకటించి వ్యవసాయ రంగానికి భరోసా కల్పించిన నాయకుడు ఆయనేనని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చాలనే సంకల్పంతో ఉమ్మడి రాష్ట్రంలో జలయజ్ఞాన్ని చేపట్టి సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. పేదల ఆరోగ్య రక్షణ కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి లక్షలాది కుటుంబాలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారని, ఉన్నత విద్య అభ్యసించే పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేసి వారి భవిష్యత్తుకు బాటలు వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. మహాపాదయాత్ర ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కష్టసుఖాలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పాలనను మలిచిన అరుదైన ప్రజానాయకుడు వైఎస్సార్ అని



కృష్ణారెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్లిన నాయకుడిగా ఆయన ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ఇలాంటి మహానేత నేడు మన మధ్య లేకపోవడం రాష్ట్రానికి తీరని లోటు. ఆయన 77వ జయంతిని జోగిపేటలో పార్టీ నాయకులు, కార్యకర్తలంతా పండుగ వాతావరణంలో నిర్వహించడం సంతోషకరమైన విషయం. వైఎస్సార్ ఆశయాలు, ప్రజా సంక్షేమ సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయి అని కృష్ణారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వైఎస్సార్ చూపిన ప్రజాసేవా మార్గంలో నడుస్తూ ప్రజల కోసం నిరంతరం పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ బాధ్యులు వెంకటేశం, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు.

# పార్టీకి చేసిన సేవలను గుర్తించి నియోజకవర్గం ఎస్ టి సెల్ అధ్యక్ష పదవి ఇవ్వండి

**శివ్వంపేట మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జులై 08:** కాంగ్రెస్ పార్టీలో తాను కార్యకర్తగా చేరి అనేక సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నానని తాను పార్టీకి చేసిన సేవలు గుర్తించి నర్సాపూర్ నియోజకవర్గ ఎస్టీసెల్ అధ్యక్ష పదవి ఇవ్వాలని శివ్వంపేట మండలం ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తాను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,లకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన కోరారు.మండల పరిధిలోని బిఖ్యాతాండకు చెందిన తిరుపతి రాథోడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా 2014 నుండి 2017 వరకు కొనసాగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం తాను శివ్వంపేట మండల ఎస్టీసెల్ అధ్యక్షులుగా కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో తనకు మంచి గుర్తింపు ఉందని ఈ విషయాన్ని పార్టీ అధిష్టాన వర్గం గుర్తించి నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్ష పదవి ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏ కార్యక్రమం నిర్వహించిన తాను అందుబాటులో ఉండి విజయవంతం కోసం శ్రమిస్తున్న విషయాన్ని తిరుపతి రాథోడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు

# శ్రీ హనుమాన్ దేవాలయం 5వ వార్షికోత్సవ వేడుకలు అందరూ ఆహ్వానితులే

**మాజీ జెడ్పిటిసి ఆముద ఆంజనేయులు**





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూలై 08:** వెల్దుర్తి, జూలై 8: వెల్దుర్తి గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయం 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారని మాజీ జెడ్పిటిసి ఆముద ఆంజనేయులు తెలిపారు.ఉదయం నుంచి శ్రీ ఆంజనేయ స్వామివారికి విశిష్ట పూజలు, ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించబడతాయి. అనంతరం మధ్యాహ్నం 1:00 గంటలకు అన్నదాన అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ పవిత్ర కార్యక్రమంలో వెల్దుర్తి గ్రామ ప్రజలు, పరిసర గ్రామాల భక్తులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# స్ట్రీట్ ఫుడ్ వ్యాపారులతో సరదాగా ముచ్చటించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్






**సంగారెడ్డి ప్రజా జ్యోతి:** అందోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనేదుకు వెళ్తున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి శివారులోని జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ స్ట్రీట్ ఫుడ్ స్టాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి వ్యాపారులతో ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే, రోజుకు ఎంత వ్యాపారం జరుగుతోంది.. వ్యాపారం ఎలా సాగుతోంది.. ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. అని అడిగి తెలుసుకున్నారు. చిన్న వ్యాపారుల సమస్యలు, వారి జీవనోపాధిపై ఆసక్తిగా వివరాలు తెలుసుకోవడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. తన ఫుడ్ స్టాల్‌కు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రావడం పట్ల వ్యాపారి ఆనందం వ్యక్తం చేశారు...ఎమ్మెల్యే ప్రస్తుత ప్రభుత్వం పనితీరు ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. వ్యాపారి అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అంచనాలను అందుకోలేక పూర్తిగా విఫలమైంది. ప్రస్తుతం ఏ వర్గం ప్రజలు కూడా సంతృప్తిగా లేరని ,కేసీఆర్ పాలనలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయి. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఉంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, లాడే మల్లేశం, మసూద్, శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న సంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక లోక్ అదాలత్!

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లాలో ఈనెల 18వ తేదీన ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. భవాని చంద్ర ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు.?ముఖ్యంగా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న చెక్ బౌన్స్ కేసులను (నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ సెక్షన్ 138) రాజీ మార్గంలో, త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.?ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ... చెక్ బౌన్స్ కేసుల్లోని ఫిర్యాదుదారులు, ప్రత్యర్థులు పరస్పర అంగీకారంతో రాజీకి వస్తే చాలా తక్కువ సమయంలోనే కేసులను ముగించుకోవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా సమయం, ధనం ఆదా అవ్వడమే కాకుండా, మనశ్శాంతి లభిస్తుందని.. కోర్టుల చుట్టూ తిరిగే దీర్ఘకాలిక వివాదాలకు శాశ్వతంగా ముగింపు పడవచ్చని ఆమె పేర్కొన్నారు.?కాబట్టి, జిల్లా పరిధిలో చెక్ బౌన్స్ కేసులతో ఇబ్బంది




పడుతున్న పక్షకారులు (బాధితులు, నిందితులు) అందరూ ఈనెల 18న జరిగే ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనుకునే వారు సంబంధిత కోర్టును గానీ, లేదా సంగారెడ్డిలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని గానీ సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని న్యాయమూర్తి సూచించారు.

## నూతన గ్రంథాలయ భవన పరిసరాలను పరిశీలించిన సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య. గ్రంథాలయ అధికారిని కల్హేర్.

**కల్హే ర్. 8.జూలై. ప్రజా జ్యోతి.**

సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా జి. అంజయ్య బ . గ్రంథాలయాల అభివృద్ధి, యువతకు పోటీ పరీక్షల కోసం మెరుగైన వసతులు కల్పించడం, ఆధునిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.



నూతన గ్రంథాలయ భవనానికి త్వరలో ప్రారంభోత్సవానికి స్థానిక నారాయణఖేడ్ శాసనసభ్యులు చేతుల మీదుగా ప్రారంభిస్తామని జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ జి అంజయ్య తెలిపారు జిల్లా గ్రంథాలయ సెక్రటరీ మనోజ్ కుమార్ .మాజీ సర్పంచ్ బూర్గుల పోచయ్య. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు. గైని దేవదాస్ తడిగురి సంగప్ప. సీనియర్ కాంగ్రెస్ లీడర్ గంపల బాషన్నా.. స్థాని క.కల్హే ర్ గ్రంథాలయ అధికారిని తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత చర్యలు చేపట్టిన పోలీసులు





**రాయికోడ్ జూలై 8 (ప్రజా జ్యోతి):** ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సింగితం గ్రామ పరిధిలోని ప్రమాదకర మలుపు (బ్లాక్ స్పాట్) వద్ద ప్రత్యేక రోడ్డు భద్రత చర్యలు చేపట్టారు.ఇటీవల ఇదే ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని,ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.వాహనదారులకు మలుపు స్పష్టంగా కనిపించేలా రహదారికి ఇరువైపులా పెరిగిన పొదలను తొలగించారు.అలాగే రోడ్డుపై ఉన్న గుంతలను ఎర్ర మట్టితో పూడ్చి,వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా మార్గాన్ని సరిచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాహనదారులు మలుపుల వద్ద వేగాన్ని నియంత్రించి అప్రమత్తంగా ప్రయాణించాలని,హెల్మెట్,సీటుబెల్ట్ వంటి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని,ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి ఇలాంటి రోడ్డు భద్రత చర్యలను నిరంతరం కొనసాగిస్తామని ఎస్సై చైతన్య కిరణ్ పేర్కొన్నారు.

## కల్హేర్‌లో ఘనంగా మొహర్రం కొడీ పీర్ల వేడుకలు నిర్వహణ.



**కల్హేర్, జూలై 8: ప్రజా జ్యోతి** కల్హేర్ మండల కేంద్రంలో మొహర్రం వేడుకలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొడి పీర్లను తయారు చేసి ఇనాందార్ గల్లీ నుంచి మీది గల్లీ వరకు ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు సందర్భంగా బసవేశ్వర చౌక్ వద్ద యువకులు పీర్లను భుజాన ఎత్తుకుని విన్యాసాలు ప్రదర్శించారు. సంప్రదాయ నృత్యాలు, డప్పుల వాయిద్యాల నడుమ సాగిన ఈ కార్యక్రమం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. వేడుకలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. మొహర్రం ఉత్సవాల సందడితో కల్హేర్ మండల కేంద్రం కళకళలాడగా, వేడుకలు ప్రశాంత వాతావరణంలో స్థానిక పోలీసులు సహాయ సహకారాలు మరియు నూతన యువ నాయకులైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల సీనియర్ కాంగ్రెస్ నాయకులఆధ్వర్యంలో కొడి పీర్ల మొహరం పండుగ విజయవంతంగా ముగిశాయి.

# చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి

## జోగిపేట చేనేత సంఘం నూతన పాలకవర్గానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ దిశానిర్దేశం





**అందోల్, (ప్రజాజ్యోతి):** జోగిపేట చేనేత సహకార సంఘం కొత్త పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో సంఘం కార్యకలాపాలు పూర్తిగా చేనేత కార్మికుల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ముందుకు సాగాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. సంఘం బలోపేతం కావాలంటే సభ్యులందరి భాగస్వామ్యం, పారదర్శకత, సమన్వయం తప్పనిసరి అని స్పష్టం చేశారు. బుధవారం మంత్రి దామోదర్ రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిసిన జోగిపేట చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో చేనేత రంగం ఎదుర్కొంటున్న పరిస్థితులు, సంఘం భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చేనేత సహకార సంఘం కేవలం ఎన్నికైన పాలకవర్గానికి మాత్రమే పరిమితం కాదని, ప్రతి చేనేత కార్మికుడి విశ్వాసాన్ని నిలబెట్టే సంస్థగా ఉండాలని అన్నారు. సంఘంలో ప్రతి సభ్యుడికి సమాన ప్రాధాన్యం కల్పిస్తూ, ఎలాంటి వివక్షకు తావులేకుండా పరిపాలన సాగించాలని సూచించారు. త్వరలోనే సంఘంలోని చేనేత కార్మికులందరితో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు, అవసరాలు, సూచనలు తెలుసుకోవాలని మంత్రి పాలకవర్గానికి సూచించారు. సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకుంటే సంఘంపై విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేనేత రంగం అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఆ లక్ష్యాల సాధనలో సంఘం కీలక పాత్ర పోషించాలని మంత్రి తెలిపారు. కార్మికుల సంక్షేమం, ఉపాధి అవకాశాల విస్తరణ, సంఘ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మంత్రి సూచనలను అమలు చేస్తూ చేనేత కార్మికుల ప్రయోజనాల కోసం కృషి చేస్తామని నూతన పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసమే ముఖ ముఖి ఉద్యోగ ఎంపిక విజయానికి మూలం

-ప్రాంగణ నియామకాలపై గీతం విద్యార్థులకు మార్గదర్శనం.

-హెచ్ఆర్ ఇంటర్వ్యూలపై టీఎంసీజీ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ సూచనలు




**పటాన్ చెరు (ప్రజాజ్యోతి):** ప్రాంగణ నియామకాల (క్యాంపస్ ప్లేస్‌మెంట్స్)లో విజయం సాధించాలంటే కేవలం సాంకేతిక నైపుణ్యాలు మాత్రమే కాకుండా, స్పష్టమైన ఆలోచన, ఆత్మవిశ్వాసం, సమర్థవంతమైన సంభాషణా నైపుణ్యాలు కూడా ఎంతో కీలకమని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శిక్షణ, మార్గదర్శకత్వం, కెరీర్ గైడెన్స్ (టీఎంసీజీ) సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ పేర్కొన్నారు.

2027 గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ విద్యార్థుల కోసం టీఎంసీజీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'హెచ్ఆర్ ఇంటర్వ్యూ ప్రశ్నలపై పట్టు సాధించడం' అనే అంశంపై ఆన్‌లైన్ కెరీర్ సన్నద్ధత కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ రోజీనా మాథ్యూ మాట్లాడుతూ, మంచి రెస్యూమే ఇంటర్వ్యూ అవకాశాన్ని కల్పించినా, ఉద్యోగం దక్కుతుందా లేదా అనేది హెచ్ఆర్ ఇంటర్వ్యూలో అభ్యర్థి చూపే ఆత్మవిశ్వాసం, స్పష్టత, వైఖరిపైనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఇంటర్వ్యూలో పరిపూర్ణ సమాధానాల కంటే నిజాయితీ, సహజత్వం, లక్ష్యంతో కూడిన స్పందనలు రిక్రూటర్లను ఎక్కువగా ఆకట్టుకుంటాయని వివరించారు. కార్యక్రమంలో స్వీయ పరిచయం, వ్యక్తిగత బలాలు, బలహీనతలు, కెరీర్ లక్ష్యాలు, విజయాలను సమర్థంగా వివరించే విధానం, సాధారణ హెచ్ఆర్ ప్రశ్నలకు సమాధానమిచ్చే పద్ధతులు, ఆత్మవిశ్వాసంతో మాట్లాడే మెళకువలు, ఇంటర్వ్యూలో తరచూ జరిగే పొరపాట్లను నివారించే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని సహజంగా ప్రతిబింబిస్తూ, సమర్థవంతమైన సంభాషణా నైపుణ్యాలతో ఇంటర్వ్యూలను ఎదుర్కోవాలని ఆమె సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం ఉద్యోగ అవకాశాలకు మార్గం చూపుతుందని, అయితే సరైన వైఖరి, కమ్యూనికేషన్ నైపుణ్యాలే విజయాన్ని ఖరారు చేస్తాయని పేర్కొన్నారు. ప్రశ్నోత్తరాలతో ముగిసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకుని, రాబోయే ప్రాంగణ నియామకాలపై ఆచరణాత్మక అవగాహనతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకున్నట్లు తెలిపారు.

# ఎంజేపీ బీసీ బాలికల వసతి గృహంలో హెచ్‌పీవీ టీకాల కార్యక్రమం

## కల్హే ర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అధికారి డాక్టర్ జెహాభ



**కల్హే ర్. 8.జూలై. ప్రజా జ్యోతి** 14.15.సంవత్సరాల ప్రతి యుక్త యువతి కచ్చితంగా హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవలెను. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ బాచుపల్లి గ్రామం పరిధిలో ఉన్న ఎంజేపీ బీసీ బాలికల వసతి గృహాన్ని సందర్శించి హెచ్‌పీవీ (హేజ.పి. వి ) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కొల్లేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అధికారి డాక్టర్ జేబా ఆధ్వర్యంలో తన సిబ్బంది ద్వారా నిర్వహించారు. తల్లిదండ్రుల సమ్మతి మేరకు సుమారు 40 మంది విద్యార్థినులకు హెచ్‌పీవీ టీకాలు అందజేశారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హెచ్‌పీవీ టీకా ప్రాముఖ్యత, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో దీని పాత్ర గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగా, వసతి గృహ సిబ్బంది, ప్రధానోపాధ్యాయు రాలు.జి. విజయ లక్ష్మి మరియు ఉపాధ్యాయులు పూర్తి సహాయ సహకారాలు అలాగే విద్యార్థినులు సహకారం . అందించడం వలన విజయవంతం చేయగలిగామని ఆమె తెలిపారు

# విద్యార్థులు రైతులతో నేరుగా మమేకమై గ్రామీణ జీవనోపాధులపై అధ్యయనం



**న్యాల్కల్ జూలై 8 (ప్రజా జ్యోతి):** మండలంలోని రాఘవపూర్ గ్రామంలో మల్లారెడ్డి యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్ విద్యార్థులు, కేవీకే జహీరాబాద్ మార్గదర్శకత్వంలో పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ ( పి ఆర్ ఏ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామ రైతులు, గ్రామస్థులతో నేరుగా మమేకమై వారి వ్యవసాయ పద్ధతులు, పంటల సాగు విధానాలు, నీటి వనరుల వినియోగం, పశుపోషణ, గ్రామీణ జీవనోపాధులు, సామాజిక పరిస్థితులు తదితర అంశాలపై సమగ్ర సమాచారాన్ని సేకరించారు. గ్రామ ప్రజల చురుకైన భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది. పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ ( పి ఆర్ ఏ) ద్వారా విద్యార్థులు గ్రామంలోని సహజ వనరులు, సామాజిక పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి అనువైన పరిష్కారాలపై అవగాహన పెంపొందించుకున్నారు. గ్రామస్థుల వద్ద ఉన్న స్థానిక అనుభవజ్ఞానం, సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు గ్రామీణాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భాగంగా సామాజిక మ్యాపింగ్, వనరుల మ్యాపింగ్, రిసోర్స్ విశ్లేషణ, ప్రాధాన్యతల ర్యాంకింగ్, టైమ్‌లైన్ విశ్లేషణ, గ్రామ పరిస్థితుల అధ్యయనం వంటి పలు పి ఆర్ ఏ కార్యకలాపాలను నిర్వహించారు. విద్యార్థుల కృషిని గ్రామస్థులు అభినందించగా, ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి, వ్యవసాయ రంగంలో నూతన ఆలోచనలకు దోహదపడతాయని పలువురు పేర్కొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి..
# గ్రామ ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా సర్పంచ్




ఇద్దరు వధువులకు పట్టుచీర, రూ.6,116 చొప్పున ఆర్థిక సహాయం..
ఇప్పటివరకు సొంత నిధులతో రూ.1.50 లక్షలు ఖర్చు చేసినట్లు వెల్లడి

**అందోలు (ప్రజాజ్యోతి):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణలో అమలు చేస్తూ కన్సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ సునీత మహిపాల్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. గ్రామానికి చెందిన ఏర్పుల దుర్గమ్మ--మాణయ్య దంపతుల కుమార్తె మాధవి, న్యాత మమత--సుధాకర్ దంపతుల కుమార్తె గంగోత్రి వివాహాల సందర్భంగా బుధవారం ఇరువురు వధువులకు గ్రామ ఆడబిడ్డల పెళ్లి కానుకగా పట్టుచీరతో పాటు ఒక్కొక్కరికి రూ.6,116 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శేరి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో గ్రామ ఆడబిడ్డల పెళ్లిళ్లకు సహాయం చేస్తానని సర్పంచ్ సునీత మహిపాల్ ఇచ్చిన హామీని నిరంతరం అమలు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ప్రతీ ప్రజాప్రతినిధికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.. అనంతరం సర్పంచ్ సునీతా మహిపాల్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల విశ్వాసంతోనే తాను ఈ పదవిలో ఉన్నానని, అందుకే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. ఇప్పటివరకు గ్రామంలో జరిగిన ఆడబిడ్డల పెళ్లిళ్ల సందర్భంగా సొంత నిధులతో సుమారు రూ.1.50 లక్షల వరకు ఖర్చు చేసి పెళ్లి కానుకలు అందజేసినట్లు వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన మాట నుంచి వెనక్కి తగ్గబోనని, గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధితో పాటు సామాజిక బాధ్యతలను కూడా సమానంగా నిర్వర్తిస్తానని, ప్రతీ కుటుంబం సంతోషంలో భాగస్వామ్యం కావడం తనకు ఆనందంగా ఉంటుందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు క్రిష్ణ, బాలయ్య, రమేష్, ఉపసర్పంచ్ పెంటయ్య, వార్డు సభ్యులు మోహన్, రమాదేవి, దుర్గయ్య, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. గ్రామ ఆడబిడ్డల పట్ల సర్పంచ్ చూపుతున్న ఆదరణపై పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యలపై పోరాటమే బీఆర్ఎస్ అజెండా

అందోలు సభలో ప్రభుత్వంపై హరీష్‌రావు విమర్శలు..
రైతు, విద్యార్థి, సంక్షేమ అంశాలపైనే ప్రధాన చర్చ



**అందోలు (ప్రజాజ్యోతి):** అందోలులో నిర్వహించిన బీఆర్ఎస్ బూత్ లెవల్ ఏజెంట్ల ఎస్ఐఆర్ అవగాహన సదస్సు రాజకీయ విమర్శలకు, ప్రజా సమస్యల ప్రస్తావనకు వేదికగా మారింది. మాజీ మంత్రి హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై విమర్శలు గుప్పిస్తూ రైతులు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు. రైతుబంధు, రుణమాఫీ, యూరియా సరఫరా, పంట బీమా వంటి హామీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని హరీష్‌రావు ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

**విద్యార్థులు, సంక్షేమ పథకాలపై ప్రశ్నలు**

రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందడం లేదని, దళితబంధు, గొర్రెల పంపిణీ, చేపల పంపిణీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల రుణాలు వంటి సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయని ఆయన ఆరోపించారు.

**ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి**

ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హుడి ఓటు జాబితాలో ఉండేలా బూత్ లెవల్ ఏజెంట్లు పనిచేయాలని సూచించారు. ఓటు హక్కు పరిరక్షణలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

**ప్రాజెక్టుల కోసం ఉద్యమం**

బస్వేశ్వర--సంగమేశ్వర ప్రాజెక్టు పూర్తి కోసం అవసరమైతే పాదయాత్ర చేపడతానని ప్రకటించిన హరీష్‌రావు, అందోలు నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించేందుకు ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రానున్న మంత్రులు

-ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఈ నెల 9న భారీ ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు రాష్ట్ర మంత్రులు రానున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ.. ఉదయం 10 గంటలకు నారాయణఖేడ్ మండలంలోని జూకల్ శివారులో రూ.47 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవనానికి శంకుస్థాపన, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని తెలిపారు. ఉదయం 11 గంటలకు నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారని, అనంతరం ఉదయం 11:20 గంటలకు భాణాపూర్ గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు కంగ్టి మండల కేంద్రంలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన చేయనున్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ఈ చారిత్రాత్మక కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, అలాగే ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఫిల్టర్ ఇసుక కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి

అక్రమ కార్యకలాపాలకు ఏమాత్రం అవకాశం ఇవ్వొద్దు
జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూలై 8:,--** జిల్లాలో చేపడుతున్న ఫిల్టర్ ఇసుక కార్యకలాపాలు ప్రభుత్వ నిబంధనలు, పర్యావరణ ప్రమాణాలు, భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించిన చట్టాలకు అనుగుణంగా మాత్రమే నిర్వహించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫిల్టర్ ఇసుక కార్యకలాపాలపై సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఫిల్టర్ ఇసుక కార్యకలాపాలు సంబంధిత అనుమతులు, నిబంధనలను కచ్చితంగా పాటించేలా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతులు లేని ఫిల్టర్ ఇసుక యూనిట్లు, అక్రమ ఇసుక నిల్వలు, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న కార్యకలాపాలను గుర్తించి వెంటనే అడ్డుకోవాలని, వాహనాలను సీజ్ చేయాలని, అవసరమైతే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, సంగారెడ్డి, జహీరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేటకు శాశ్వత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం

**మంత్రి దామోదర్ రాజనర్సింహ చొరవతో కొత్త భవన నిర్మాణానికి మార్గం సుగమం**

**ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన రిజిస్ట్రేషన్ సేవలు అందించడమే లక్ష్యం**




**అందోలు (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లాలోని జోగిపేట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయానికి శాశ్వత ప్రభుత్వ భవనం నిర్మాణం దిశగా కీలక ముందడుగు పడింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవతో కొత్త భవన నిర్మాణానికి అవకాశం లభించడంతో ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్న సబ్-రిజిస్ట్రార్ కార్యాలయానికి సొంత భవనం ఏర్పాటు కానుండటంతో రిజిస్ట్రేషన్ సేవలు మరింత సమర్థవంతంగా, సౌకర్యవంతంగా అందుబాటులోకి రానున్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక వసతులతో భవనాన్ని నిర్మించనున్నట్లు సమాచారం. కొత్త భవనం అందుబాటులోకి వస్తే ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన రిజిస్ట్రేషన్ సేవలు అందడంతో పాటు కార్యాలయ నిర్వహణ కూడా మరింత మెరుగుపడనుంది. స్థలాభావం, పార్కింగ్, ప్రజలకు వేచి ఉండే సౌకర్యాలు వంటి సమస్యలకు కూడా పరిష్కారం లభించనుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాలను శాశ్వత భవనాల్లోకి మార్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో చర్యలు చేపడుతుండగా, జోగిపేట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయానికి కొత్త భవనం మంజూరు కావడం ఆ దిశలో మరో కీలక అడుగుగా స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# మంత్రుల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు.

**వనపర్తి :** పలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల నిమిత్తం వనపర్తి జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర మంత్రిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వాకిటి శ్రీహరి కి జూపల్లి కృష్ణారావు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు పార్టీ శ్రేణులకు పెద్దలకు.మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పట్టణాధ్యక్షులు, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం, ఃఒం లు, సింగిల్ విండో అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు మాజీ కౌన్సిలర్లు,

# భారీగా పెరగనున్న ఆస్తి పన్ను

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగర మున్సిపల్ పరిపాలనా వ్యవస్థలో గత ఏడు దశాబ్దాలలోనే ఎన్నడూ లేనంతటి అతిపెద్ద సంస్కరణకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 1955 నాటి పాత జీహెచ్ఎంసీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేస్తూ.. మారుతున్న కాలం, వేగంగా విస్తరిస్తున్న నగర అవసరాలకు అనుగుణంగా సరికొత్త చట్టాన్ని తీసుకురాబోతోంది. ఇందులో భాగంగా ది డ్రాఫ్ట్ కోర్ అర్బన్ రీజియన్ బిల్, 2026 ముసాయిదాను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసింది. క్యూర్ బిల్లుగా పిలుస్తున్న ఈ మార్పును హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతంలో పౌర సేవలను మరింత వేగవంతం చేయడానికి, పరిపాలనను ఆధునీకరించడానికి ఈ చారిత్రాత్మక బిల్లును రూపకల్పన చేసినట్లుగా చెబుతున్నారు.హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోకి వచ్చే జీహెచ్ఎంసీ , సైబరాబాద్ , మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్లను ఒకే సమగ్ర పరిపాలనా చట్టం కిందికి తీసుకురావడం. ప్రస్తుతం నగరంలో అర్బన్ ప్లానింగ్, రోడ్లు, తాగునీటి సరఫరా, డ్రైనేజీ, రవాణా, ప్రజారోగ్యం, విపత్తు నిర్వహణ వంటి సేవలను వేర్వేరు విభాగాలు చూస్తుండటంతో సమన్వయ లోపం ఏర్పడుతోంది. ఈ కొత్త చట్టం ద్వారా ఈ విభాగాలన్నింటినీ అనుసంధానించనున్నారు. తద్వారా ప్రాజెక్టుల అమలు వేగవంతం కావడమే కాకుండా పౌరులకు నాణ్యమైన సేవలు అందుతాయని అధికారులు చెబుతున్నారు.ప్రస్తుతం అమల్లో ఉన్న యాన్యువల్ రెంటల్ వాల్యూ ఆధారిత ఆస్తి పన్ను విధానానికి ఈ బిల్లు స్వస్తి పలకనుంది. దీని స్థానంలో మార్కెట్ రేట్లకు అనుగుణంగా ఉండే క్యాపిటల్ వాల్యూ ఆధారిత సరికొత్త ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నమూనాను ప్రవేశపెట్టాలని ప్రతిపాదించారు. ఒక స్మార్ట్ గవర్నెన్స్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని బిల్లులో ప్రతిపాదించారు. వీటితో పాటు జీఐఎస్ ఆధారిత అర్బన్ ప్లానింగ్, భూగర్భ యూటిలిటీల సమగ్ర నిర్వహణ, ఒకే డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా పౌర సేవలు, సులభతర వాణిజ్యం లో భాగంగా సింగిల్ ట్రేడ్ లైసెన్స్ విధానం, సరళీకృత భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియ వంటి కీలక సంస్కరణలను ఇందులో పొందుపరిచారు. పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే భవనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, సకాలంలో పన్నులు చెల్లించే వారికి రిబేటులు కూడా ఇవ్వనున్నారు.ఈ డ్రాఫ్ట్ అజఖీఇ బిల్-2026 ను ప్రజల అభిప్రాయాల కోసం పబ్లిక్ డొమైన్‌లో ఉంచారు. హైదరాబాద్ నివాసితులు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, నిపుణులు, పారిశ్రామిక రంగానికి చెందిన ప్రముఖులు ఈ ముసాయిదాను పరిశీలించి, తమ విలువైన సలహాలు, సూచనలను జూలై 24, 2026 లోగా సమర్పించాలని జీహెచ్ఎంసీ కోరింది. అధికారిక జీహెచ్ఎంసీ వెబ్‌సైట్ ద్వారా ప్రజలు తమ ఫీడ్‌బ్యాక్‌ను పంపవచ్చని, వచ్చిన సూచనలను నిశితంగా పరిశీలించి చిన తర్వాతే బిల్లుకు తుది రూపునిచ్చి అసెంబ్లీలో ప్రవేశపెడతామని ప్రభుత్వ ఉన్నతాధికా రులు స్పష్టం చేశారు. ఈ బిల్లు నగర పాలనలో కొత్త మార్పు తీసుకు రానుంది.

# అలక పాన్పు ఎక్కిన కొండా

**వరంగల్ :** తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతల మధ్య దశాబ్దాలుగా నడుస్తున్న రాజకీయ వైరం ఇప్పుడు అధికారికంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు చేరింది.లంగాణ మంత్రి కొండా సురేఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. తన శాఖలో ఎమ్మెల్యేల జోక్యాన్ని కొండా సురేఖ ఆమె ప్రస్తావించారు. తాను పర్యవేక్షిస్తున్న దేవాదాయ శాఖ లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షలు చేయడం ఏంటని లేఖలో ప్రశ్నించారు. మంత్రిత్వ శాఖలో ఎమ్మెల్యేల జోక్యం ఏమిటని కొండా సురేఖ నిలదీశారు. దీనిపై క్రమశిక్షణ కమిటీ చేత విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. కడియం శ్రీహరి సమీక్షలు చేస్తూ... ఇతరులు సమీక్షలు చేయడం వల్ల మంత్రిత్వ శాఖలో గోప్యత ఉండదని, దాని వల్ల మంత్రులకే కాకుండా ప్రభుత్వానికి కూడా ఇబ్బందిగా మారతాయని కొండా సురేఖ రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇలాంటి చర్యలను ఆదిలోనే తుంచి వేయకపోతే ప్రతి ఒక్కరూ ప్రతి మంత్రిత్వ శాఖలోజోక్యం చేసుకునే ప్రమాదం ఉందని కూడా కొండా సురేఖ ఆందోళన వ్యక్తం చేశారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రిగా ఉన్న తనను పూర్తిగా విస్మరించి, తన శాఖా పరిధిలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారిక సమీక్షా సమావేశం నిర్వహించడంపై మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు జూలై 7, 2026 నాటి అధికారిక లేఖ ద్వారా ఆమె సీఎం రేవంత్ రెడ్డికి నేరుగా ఫిర్యాదు చేస్తూ.. కడియం శ్రీహరిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపుతోంది.ఈ వివాదానికి అసలు కారణం.. జూలై 6వ తేదీన హైదరాబాద్ బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిర్వహించిన ప్రత్యేక సమావేశమే. మంత్రి సురేఖకు గానీ, ఆమె కార్యాలయానికి గానీ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా.. కడియం శ్రీహరి నేరుగా దేవాదాయ శాఖ డైరెక్టర్, ఇతర ఉన్నతాధికారులను పిలిపించుకుని పలు దేవాలయాల అభివృద్ధిపై సమీక్ష జరిపారు. అంతేకాకుండా, మాస్టర్ ప్లాన్ల రూపకల్పన, ప్రత్యేక అధికారుల బృందం ఏర్పాటు, ఒక నెల రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలంటూ అధికారులకు ఎమ్మెల్యే స్థాయిలోనే ఆదేశాలు జారీ చేయడంపై కొండా సురేఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.మాస్టర్ ప్లాన్లు, అధికారుల కమిటీల ఏర్పాటు వంటివి పూర్తిగా శాఖా మంత్రి స్థాయిలో నిర్ణయించాల్సిన అంశాలు. ఒక ఎమ్మెల్యే ఇలా సమీక్ష చేయడం ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో అనుచిత సంప్రదాయం. ఇది కేవలం పరిపాలనా లోపం కాదు, నా రాజ్యాంగబద్ధ అధికారాలను బహిరంగంగా ప్రశ్నించే ప్రయత్నం అని కొండా సురేఖ లేఖలో సీఎంకు కుండబద్దలు కొట్టారు.

నా దేవాదాయ శాఖలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి జోక్యం సరికాదు

నాకు సమాచారం ఇవ్వకుండా అధికారులతో కడియం శ్రీహరి సమీక్ష జరిపాడు

ప్రభుత్వ పరిపాలన వ్యవస్థ విశ్వసనీయతకు సంబంధించిన అంశం కాబట్టి?

ఈ లేఖ ద్వారా వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో ఉన్న పాత గ్రూపు రాజకీయాలు మరోసారి బట్టబయలయ్యాయి. గతంలో కూడా తన వ్యక్తిగత, రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కడియం శ్రీహరి ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలను రెచ్చగొట్టి నాపై దుష్ప్రచారం చేయించారని, ఆ కుటిల ప్రయత్నాలు విఫలమయ్యాయని సురేఖ నేరుగా సీఎంకు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన కడియం శ్రీహరికి పార్టీలో విపరీతమైన ప్రాధాన్యత ఇస్తూ.. కనీసం సీనియర్ మంత్రి అయిన తన శాఖలోనే జోక్యం చేసుకునేలా ప్రోత్సహించడంపై ఆమె తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది.దేవాదాయ శాఖ మంత్రికి సమాచారం లేకుండా ఎమ్మెల్యే ఎలా సమీక్ష నిర్వహిస్తారనే దానిపై కడియం శ్రీహరి నుంచి వివరణ కోరాలని, ప్రజాప్రతినిధులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆమె కోరారు. ఈ ఫిర్యాదుకు సంబంధించిన ప్రెస్ నోట్, ఫోటోలు, దినపత్రిక క్లిప్పింగులను కూడా సీఎంకు జతపరిచారు. ఒకవైపు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ.. సీనియర్ లీడర్లు అయిన కొండా సురేఖ, కడియం శ్రీహరి మధ్య ఈ లేఖాస్త్రాల యుద్ధం ఎటు దారితీస్తుందో, దీనిపై సీఎం రేవంత్ రెడ్డి ఎలా స్పందిస్తారో అన్నది ఇప్పుడు కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది.

# ఎంజీ యూనివర్సిటీలో విద్యార్థినుల ఆందోళన

**నల్గొండ :** నల్గొండ పట్టణంలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో విద్యార్థినిలు అర్ధరాత్రి అందోళనకు దిగారు. హాస్టల్ బాత్ రూముల్లో నీటి కొరత ఉందంటూ వీసీ నివాసం ముట్టడించారు. రాత్రి సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. వీసీ బయటకు వచ్చే వరకు కదిలేది లేదన్నారు. రెండు గంటలుగా వీసీ నివాసం ఎదుటే విద్యార్థినుల బైఠాయించారు.

# ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

**నల్గొండ :** రెండుసార్లు ఎమ్మెల్యేగా చేసినా సొంత ఇల్లు, కారు కూడా లేకుండా కేవలం ఒక పాత స్కూటర్‌తో సాధారణ జీవితం గడిపిన అసలు సిసలైన 'ప్రజల మనిషి', కాంగ్రెస్ సీనియర్ నేత కొమ్మిడి నర్సింహారెడ్డికి తెలంగాణ ప్రభుత్వం అత్యున్నత గౌరవం కల్పించింది. భువనగిరి మాజీ ఎమ్మెల్యే అయిన నర్సింహారెడ్డి నిన్న తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆయన అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాల మేరకు జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది.రాజకీయాల్లో నీతికి, నిజాయతీకి బ్రాండ్ అంబాసిడర్‌లా బతికిన నర్సింహారెడ్డి లాంటి గొప్ప నిరాడంబర నాయకుడికి ఈ రకమైన గౌరవం దక్కడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.